మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :235 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 24-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## దావోస్ లో తెలంగాణ ధమాకా..

### పెట్టుబడుల సాధనలో రేవంత్ సర్కార్ రికార్డ్..!

పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న సీఎం రేవంత్ బృందం.. అనుకున్న దానికంటే ఎక్కువగా పెట్టుబడులను ఆకర్షించింది. తెలంగాణకు రికార్డు స్థాయి పెట్టుబడులు తీసుకురావడంలో సీఎం రేవంత్ టీమ్ సక్సెస్ అయ్యింది. ఈ సదస్సులో ఏకంగా లక్షా 78 వేల 950 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు సాధించింది. కొత్త ఒప్పందాలతో 49 వేల 500మందికి ఉద్యోగాలు రానున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పెట్టుబడుల సాధనలో ఇదే అతి పెద్ద రికార్డు. ఈ సదస్సులో పదికిపైగా సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించి పెట్టుబడులు ఆకర్షించింది రేవంత్ సర్కార్.దావోస్ పర్యటనలో అమెజాన్‌తో భారీ ఒప్పందం కుదుర్చుకుంది రేవంత్ సర్కార్. హైదరాబాద్‌లో ఏకంగా 60,000వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ కంపెనీ అంగీకరించింది. డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకేతో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ భారీ విస్తరణ దిశగా నిర్ణయం తీసుకుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లోఅదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించేందుకు ఇన్ఫోసిస్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ 750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల




నిర్మాణం సాగుతుంది. టిల్మాన్ గ్లోబల్ హెల్డింగ్స్‌తో రూ.15 వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి ఎంవోయూ కుదుర్చుకుంది. సన్ పెట్రోకెమికల్స్, కంట్రోల ఎస్, జేఎస్?డబ్ల్యూ కంపెనీలు రాష్ట్రంలో కీలక ప్రాజెక్టులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో 45,500 కోట్లు, కంట్రోల్ ఎస్ కంపెనీ 10వేల కోట్లు, జేఎస్?డబ్ల్యూ కంపెనీ రాష్ట్రంలో 800 కోట్లు, స్కై రూట్ కంపెనీ 500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. వీటితో పాటు హెచ్‌సీఎల్, యూనీలివర్, విప్రో కంపెనీల విస్తరణ ఒప్పందాలతో భారీగా ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 16 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 47,550 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

## భార్యను చంపి.. కుక్కర్‌లో ఉడికించి.



వెంకట మాధవి హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో గంటకో నిజాన్ని బయటపెడుతున్నాడు కిల్లర్ గురుమూర్తి. ఓ మహిళతో వివాహేతర సంబంధం కారణంగానే గురుమూర్తి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా ఆయన మొబైల్‌లో ఓ మహిళ ఫోటోలు గుర్తించినట్టు సమాచారం. ఇదే విషయమై వారిద్దరి మధ్య గొడవ జరిగినట్టుగా తెలుస్తోంది. అయితే పోలీసుల నుంచి ఈ కేసు విషయమై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉంటే.. గురుమూర్తి నడిపిన క్రైమ్ కథ ఖాకీలతో పాటు సభ్య సమాజాన్ని నివ్వెరపోయేలా చేస్తోంది.

2లో


## ఈ సారి భారతరత్న దక్కేది ఎవరికి?




ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే..భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది.

2లో

## మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు:



యాదాద్రి: తెలంగాణ రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని చూస్తుంటే బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకుంటున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేని సిగ్గులేని నేతలు గ్రామసభలకు అడ్డుతగులుతున్నారని మంత్రి ఘాటుగా స్పందించారు. దీక్షలు, నిరసనల పేరుతో అడుగడుగునా అడ్డం పడుతున్నారని తుమ్మల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.

## నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!

నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి



గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు

2లో

## మంత్రి సీతక్కకు నిరసన సెగ..



హైదరాబాద్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కు నిరసన సెగ తగిలింది. బుధవారం మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో డంపింగ్ యార్డులో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) యంత్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ఆమెను స్థానికులు అడ్డుకున్నారు. డంపింగ్ యార్డును తొలగించాలంటూ ఎంతో కాలంగా తాము డిమాండ్ చేస్తుంటే.. ఇక్కడే మరో కొత్త యంత్రాన్ని ప్రారంభిస్తారా అంటూ ప్రశ్నించారు డంపింగ్ యార్డు కారణంగా తాము, తమ పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా స్థానిక బీజేపీ నేతలు కూడా నిరసనకు దిగారు. మహిళలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడంతో మంత్రి వారితో మాట్లాడారు. డంపింగ్ యార్డు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయినా ఆందోళనకారులు శాంతించకపోవడంతో మేడిపల్లి పోలీసులు చెదరగొట్టి అక్కడి నుంచి పంపించేశారు. స్థానికుల ఆందోళనల మధ్యనే మంత్రి సీతక్క ఐటీసీ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఎస్‌డబ్ల్యూఎం యంత్రాన్ని ప్రారంభించారు.


## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్.



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. దావోస్ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి తనను ఐటీ ఉద్యోగి అంటూ మాట్లాడడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తనను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలుచుకున్నా.. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ,

2లో

## ఢిల్లీలో ఎన్నికల ప్రచార జోరు..



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేలా వడివడిగా అడుగులు వేస్తున్నాయి. ఢిల్లీలో ప్రతి వర్గాన్ని ఆకట్టుకోవడానికి మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే బీజేపీ, ఆప్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం పీక్స్‌కు చేరింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పైచేయి చేసేందుకు కమలనాథులు వ్యూహాలు

2లో

నమస్తే హైదరాబాద్ శుక్రవారం, జనవరి 24-2025

# భార్యను చంపి..కుక్కర్‌లో ఉడికించి.

అసలేం జరిగిందంటే..
గురుమూర్తి ఆర్మీలో పనిచేసి రిటైర్ అయ్యాడు. 13ఏళ్ల క్రితం మాధవిని పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరు పిల్లల తండ్రి అయినా భార్యను అనుమానించడం మానలేదు. అనుమానం పెనుభూతమై.. భార్యను చంపాలని స్కెచ్చేశాడు. సంక్రాంతి సెలవుల్ని అడ్డం పెట్టుకుని.. పిల్లల్ని అత్తామామ ఇంటికి పంపాడు. రెండు రోజుల తర్వాత అంటే ఈ నెల 15న మాధవిని కిరాతకంగా చంపేశాడు. మటన్ కొట్టే చెక్కముక్కను ఉపయోగించి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. కుక్కర్‌లో ఉడకబెట్టి.. ఆ తర్వాత ఎండబెట్టి పొడిగా మార్చాడు. పౌడర్‌ని జిల్లెలగూడ చందన చెరువులో కలిపేశాడు. ఈ క్రమంలో యూట్యూబ్‌లో మర్డర్ చేశాక ఎస్కేప్ ఎలా అనే వీడియోలను పదే పదే చూశాడట గురుమూర్తి.
ఎవరికీ అనుమానం రాకుండా మాధవి తనతో గొడవ పెట్టుకుని ఇంట్లోంచి వెళ్లిపోయిందని నమ్మించాడు. కానీ మాధవి తల్లిదండ్రులు గురుమూర్తి మాటల్ని నమ్మలేదు. తమ బిడ్డ ఆచూకీ చెప్పాలని మీర్‌పేట్ పోలీసుల్ని ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే.. భయంకరమైన నిజాలు బయటికొచ్చాయి. మృగాన్ని మించిన కిరాతకం%ొ% సైకోలు సిగ్గుపడే అమానవీయం.. గురుమూర్తిని ప్రశ్నిస్తున్న పోలీసులు.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. దాని ఆధారంగా ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు.

# నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!

ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.
నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.

# ఈ సారి భారతరత్న దక్కేది ఎవరికి?

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం.

# సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్.

విద్య, అంకితభావం అనేవి ఎంతో అవసరం అని మాజీ మంత్రి చెప్పారు. కానీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బుల సంచులు పంపడానికి ఇవేమీ అవసరం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.."ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న అక్కాచెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం.. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా, దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు కాబట్టి ఆయన ఆలోచనలు ఓ ఉద్యోగి లాగానే ఉంటాయని వ్యాఖ్యానించారు.

## కియా కారు లాంచ్ చేసిన మేయర్ అమర్ సింగ్




**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** మేడిపల్లి 2వ డివిజన్‌లోనీ కియా షోరూంలో కియా కార్ లాంచ్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ తో కలసి కియా మోటార్స్ కొత్త మోడల్ కియా సైరోస్ ను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, స్టానిక కార్పొరేటర్ సుభాష్ నాయక్ సీనియర్ నాయకులు కవిడ కుమార్ మరియు షోరూం టీం సందీప్ కుమార్ ఎ వి పి, సేల్స్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మంచి చేయాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు: మంత్రి తుమ్మల ఆగ్రహం..

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ 15వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం జరిగేలా సాఫ్‌వేర్ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రూ.2 లక్షలకు పైగా ఇంకా రుణమాఫీ కాని రైతులకు మార్చి నెలలో షెడ్యూల్ పెట్టి రుణమాఫీ చేస్తామని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని, ముందు సమస్యలను అధికారులు, తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యలు పరిష్కరించడం తన బాధ్యతంటూ మంత్రి పొన్నం చెప్పారు.

# ఢిల్లీలో ఎన్నికల ప్రచార జోరు..

రచిస్తున్నారు. రిపబ్లిక్ డే తర్వాత బీజేపీ ఎన్నికల ప్రచారం మరింత జోరందుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్లు %–% కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు దేశ రాజధానిలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ కనీసం మూడు ఎన్నికల సభల్లో పాల్గొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జనవరి 29, 31, ఫిబ్రవరి 2న దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఎన్నికల సభల్లో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 15 ఎన్నికల సభల్లో ప్రసంగిస్తారని తెలుస్తోంది. అటు జేపీ నడ్డా కూడా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పలు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కిస్తారు. ఫిబ్రవరి 10 నాటికి ఎన్నికల ప్రక్రియ ముగించాలని %జజుజ% నిర్ణయించింది. ఢిల్లీలో 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ ప్రకటించింది. ఢిల్లీలో 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. 70 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అత్యధికంగా అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అన్ని పార్టీల నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు.

## కాజీపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా కాలేశ్వరం శ్రీకాంత్ మాదిగ




**కాజీపేట జనవరి 23 నమస్తే హైదరాబాద్**
మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ (ఎమ్మార్పీఎస్ టీ) వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు జాతి ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా మరియు ఎమ్మార్పీఎస్ టి ని బలోపేతానికి నేడు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో 47వ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ ప్రాంతానికి చెందిన కాలేశ్వరం శ్రీకాంత్ మాదిగను కాజిపేట్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం (ఎమ్మార్పీఎస్) డిమాండ్ చేశారు. ఈ య్నెక్క కార్యక్రమంలో ఎడ్ల ఉపేందర్ మాదిగ, సిరిపాక కుమార్ ఇమ్మడి రవి సిరిపాక ప్రశాంత్, దుపెట్ట మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఘట్ కేసర్ లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**ఘట్కేసర్ జనవరి 23 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కే వి ఆర్ ఆర్ గార్డెన్ లో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు–మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కె.కరుణాకర్, మున్సిపల్ యువ మోర్చా అధ్యక్షులు కె. విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, లంబ పవన్ బూత్ అధ్యక్షురాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి నీ సత్కరించిన సద్దాం హుస్సేన్

**కాజీపేట జనవరి 23 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలోని జంగా రాఘవ రెడ్డి నివాసంలో మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన ఖో ఖో పోటీల్లో భారత్ కు మొట్టమొదటి వరల్డ్ కప్ విజయాన్ని అందించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ఖో ఖో రాష్ట్ర అధ్యక్షుడు ముందు వరుసలో ఉండి పోటీలలో పాల్గొన్న మన తెలంగాణ క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నిలిచారు ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి కృతజ్ఞతలు తెలియచేసి శాలువాతో సత్కరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా అభిమానులు పాల్గొన్నారు





## కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు అంతా బుట్టకమే – బండారి ఆంజనేయులు

**ఘట్కేసర్ జనవరి 23 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గత మూడు రోజులుగా ఆరు గారెంటీలు నేపథ్యంలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులకు ఎక్కడ పొంతన లేని సమాధానాలతో ఇవ్వడంతో అసహనం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలచే దరఖాస్తులు పెట్టించడం తప్ప అర్హులైన వారికి ఎవరికీ రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇవ్వడం లేదని, ప్రజలు గమనిస్తున్నారని అని అన్నారు. ఈ ప్రజా పాలన కార్యక్రమం అంతా బూటకం, కాలయాపన చేయడం తప్ప ఇంకేం చేయట్లేదని అని అన్నారు.

# ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తున్న పర్యావరణ దేవాదయ శాఖ మంత్రి కొండాసురేఖ



**హనుమకొండ జనవరి 23 నమస్తే హైదరాబాద్**

హన్మకొండ రాంనగర్ లోని తన నివాసంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఒక్కొక్కరిగా ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి ఆయా శాఖలు అధికారులను ఫోన్లలో సంప్రదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తున్న నూతన పథకాలు అర్హులకు అందేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నందున ఈ విషయంలో ఆందోళన చెందవద్దని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల విషయంలో లబ్దిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని మంత్రి తేల్చి చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## తుంగతుర్తి లో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 23:**

భారతజాతి వేకువ కిరణం, కణకణ మండే నిప్పుకణం, స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సూర్యుడు జయంతే కాని వర్ధంతి లేని అమరుడు, ఆజాద్ హింద్ పౌజ్ ను స్థాపించి తెల్లవారి గుండెల్లో నిద్రించిన వీరుడు, స్వాతంత్ర్య సాధనే తన జీవిత ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దు బిడ్డ, ఆజాద్ హింద్ ఫౌజ్ జీవగడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పరాక్రమ దివస్ సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో సుభాష్ ఎలక్ట్రికల్స్ ప్రోపరేటర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను స్థానిక వ్యాపారస్తులతో కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్,శ్రీనివాస్, మధు, శశి, జ్యోతి బస్ ,సైజాన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి కులగనణ సర్వేను వంధ శాతం పూర్తి చేయాలి

## యువజన నాయకుడు- వర్కల శివకిశోర్ గౌడ్



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** బి.సి కులగనణ సర్వేను వంధ శాతం పూర్తి చేసిన తరువాతే ఎన్నికలకు వెళ్లాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ కో కన్వీనర్, యువజన నాయకుడు వర్కల శివకిశోర్ గౌడ్ ప్రకటన విడుదల చేసాడు. అయన మాట్లాడుతూ దేశంలో ప్రతిఒక్కదానికి లెక్కలు ఉన్నాయని బి.సి లకు మాత్రమే లెక్కలు లేవని నాటి నుండి నేటి వరకు రాజకీయం గా బి.సి లు అణిచివేయబడుతున్నారని అన్నారు అలాగే రిజర్వేషన్ల పై బి.సి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలందరు అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి అఖిలపక్షంతో వెళ్లి బీసీలకోసం ఆనాడు బి.పి మండల్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం నేడు ఉన్న పరిస్థితులకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో 100% సమగ్ర కులగనణ సర్వేను పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలనీ బీసీ రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ మేధావులు న్యాయన్నిపుణులు బిసి సామాజికవేత్తలు అఖిలపక్ష పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలిబీసీ రిజర్వేషన్ల పెంపు పై జస్టిస్ ఈశ్వరయ్య రూపొందించిన బీసీ రిజర్వేషన్ల ముసాయిధ చట్టాన్ని ప్రభుత్వం పరిమిలోకి తీసుకొని అసెంబ్లీ సమావేశపరిచి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించాలి.

అసెంబ్లీలో రూపొందించిన చట్టాన్ని అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి అఖిలపక్ష పార్టీలు బిసి ఉద్యమకారులతో సీఎం నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి ప్రధాని ని కలవాలి అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను ఏబిసిడిగా లుగా వర్గీకరించాలి ఈ సంవత్సరం 2025 లో దేశంలో జరిగే జాతి జన గణనలో బీసీ కులగలను చేర్చాలని వర్కల శివకిశోర్ గౌడ్ అన్నారు.

## వేరుశెనగ చేనులో మహిళా కూలీలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్ జనవరి 23 నమస్తే హైదరాబాద్**

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆప్యాయంగా పలుకరించారు. కూలీలు వేరుశెనగ చేనులో పనులు నిర్వహిస్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. కూలీలతో మమేకమై ముచ్చటించారు. పొలం పనులు ఏ విధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం రైతులకు పండగలా మారిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరించారు. అంతేగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేసారని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా తమ వద్దకు వచ్చి కూలీల కష్టాలు తెలుసుకున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వపథకాలకు అర్హులైన ప్రజలందరు దరఖాస్తు చేసుకోవాలి

## కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డ్ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో రేషన్ కార్డు అర్హులైన జాబితా ను ప్రకటించారు, అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హత వున్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల కోసం వార్డ్ సభ లో దరఖాస్తు చేసుకోవడం జరిగింది, ఇంకా అర్హత కలిగిన వారు మున్సిపల్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాలనీ ల అధ్యక్షాకార్యదర్శులు, కాలనీ వాసులు మహిళలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ గురుకులాల్లో పిల్లలను చేర్పించండి

## సాంస్కృతిక సారధి కళాకారుల అవగాహన ప్రదర్శన



**జనగామ జిల్లా (నమస్తే హైదరాబాద్)** :జనగామ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మేడం ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రభుత్వ గురుకులాల్లో చేర్పించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు లింగాల ఘనపూర్ మండలం మాణిక్యపురం గ్రామ లో విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరిచారు,ఈ సందర్భంగా సారధి కళాకారులు పాటలు మాటల రూపంలో వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా పిల్లలకు మెను ప్రకారం భోజన వసతి మరియు బడులల్లో గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని గురుకుల పాఠశాలలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, టీం లీడర్ పిన్నింటి రత్నం, జనగామ శంకర్,బానోత్ గణేష్,కారుపోతుల సోమయ్య, కేమిటి కనకరాజు,బీజూరి చంద్రశేఖర్,పన్నీరు శ్రీనివాస్,సంజీవ్ నాయక్,సప్న,చామంతి,రంజాన్ బి,పద్మ,మమత,తదితరులు పాల్గొన్నారు,

## ఎలాంటి స్పష్టత లేకుండా ముగిసిన ప్రజా పాలన గ్రామసభ

### అధికారులను నిలదీసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న



**యాదాద్రి భువనగిరి జిల్లా(నమస్తే హైదరాబాద్ )** :గుండాల మండలం వస్తా కొండూరు గ్రామంలో జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో అధికారులు లబ్ధిదారులకు ఎలాంటి స్పష్టతనివ్వకుండానే వెళ్ళిపోయినటువంటి పరిస్థితి నెలకొన్నదనీ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు పథకాల అమల్లో భాగంగా దరఖాస్తు చేసుకున్నటువంటి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారా లేకపోతే దరఖాస్తులు స్వీకరిస్తున్నారా, అధికారులు ప్రజలకు ఎలాంటి సమాధానం చెప్పలేక తూతూ మంత్రంగానే ప్రజా పాలన గ్రామసభను ముగించడం జరిగింది. కేవలం దరఖాస్తు పెట్టుకున్నటువంటి లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి ఏదో పథకం మంజూరైనట్టుగా డ్రామాలాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో ఉన్నటువంటి ఆదరణను పరీక్షించుకోవడానికి మాత్రమే నిర్వహిస్తున్నటువంటి సభలుగానే భావిస్తున్నాం. ఆయా గ్రామాల్లో జరిగినటువంటి గ్రామ సభల్లో ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకతను గమనించినటువంటి అధికారులు గురువారం దరఖాస్తుదారుల పేర్లు మాత్రమే చదవడం జరిగింది. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దరఖాస్తుదారుల జాబితా లో మీ పేరు ఉందని ఓటర్లను మభ్య పెట్టడానికే వస్తున్నటువంటి ప్రయత్నాలుగా స్పష్టంగా కనిపిస్తుంది . ప్రజలు కాంగ్రెస్ పార్టీని అంత గుడ్డిగా నమ్మేటువంటి పరిస్థితి లేదు కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం.

# ప్రజా పాలన గ్రామసభ రసభస

## అధికారులను నిలదీసిన గ్రామ ప్రజలు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** : దేవరుప్పుల మండలంలోని దేవుని గుట్ట తండ గ్రామాల్లో అధికారులు గురువారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభ రసభసగా మారింది ఈ సందర్భంగా గ్రామ సభలో గతంలో సంక్షేమ పథకాలకు అప్లై చేసుకున్న లబ్ధిదారుల లిస్టును అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనార్హుల పేర్లు వచ్చాయని భూస్వాములకే ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఆ గ్రామ నాయకులు నచ్చే చెప్పే ప్రయత్నం చేశారు అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు పరిస్థితి చక్కదిద్దారు. ప్రజా పాలన లో పాల్గొన్న అధికారులు ఎంపీ ఓ సురేష్ కుమార్,ఏఈఓ సనా,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఎస్సై సృజన్ కుమార్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో బోడుప్పల్ పరుగులు

## రూ.9.28 కోట్ల నిధులతో పనులు ప్రారంభించిన మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిలో అగ్రగామిగా పరుగులు పెడుతుందని కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం నాడు కార్పొరేషన్ పరిధిలోని 1,2,3,4,6,7,9,25,26 డివిజన్లలో రూ. 9.28. కోట్ల నిధులతో పలు రకాల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా తనకు వచ్చిన తక్కువ సమయంలోనే అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని దానికి సహచర కార్పొరేటర్లు సహకారం, అధికారుల తోడ్పాటు మరువలేనిదని అన్నారు.బోడుప్పల్ ను అన్ని రంగాల్లో





అభివృద్ధి చేసేందుకు బృహత్తర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ , మున్సిపల్ కమీషనర్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ,కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్ , కొత్త లక్ష్మి రవి గౌడ్ , కొత్త చందర్ గౌడ్ , కాటేపల్లి లత రాంచందర్ రెడ్డి , మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి , జక్కా పద్మ రాములు , పొద్దుటూరి శోభరాణి వెంకటేష్ గుప్త , కంటెస్టెడ్ కార్పొరేటర్లు కుర్రి శివ శంకర్ , కొత్త ప్రభాకర్ గౌడ్ , హరినాథ్ రెడ్డి , మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాలనీ అధ్యక్షులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మున్సిపాలిటీ వద్దు - గ్రామ పంచాయితే ముద్దు అంటున్న ఎదులబాద్ గ్రామస్తులు



**ఘట్కేసర్,జనవరి 23(నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లోని ఎదులాబాదులోని వార్డు కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోస,రైతు భరోసా అర్హుల పేర్లు అధికారులు చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇల్ల లీస్టులో పేర్లు రానివారు, కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, రాకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సభ్యులను, అధికారులను ప్రజలు నిలాదీశారు. గ్రామ మహిళలు ఎదులాబాదు గ్రామాన్ని గ్రామపంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో కలపడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన చేశారు. పోలీసులు ప్రజలతో మాట్లాడి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ప్రజలకు ఏంచెప్పాలో తెలియక అధికారులు అసహనంతో సభ ముగించి అక్కడి నుండి వెళ్ళిపోయారు... ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ తాసిల్దార్, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యాశకు పోయి డబ్బులు పెట్టి మోసపోవద్దు

## ఆన్లైన్ గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్ ల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ నేరాల పట్ల సర్కిల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్




**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 23:**

ప్రజలు ఆన్లైన్,గొలుసు కట్టు,మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని,గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లి మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు.కొన్ని గంటల్లో,ఒక రోజులోనే,వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ,ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఎర వేస్తున్నారని,ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు,మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్గా జాయిన్ అయ్యి వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్,గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారు అని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్లు స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు.చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్ గా నడుపుతారని భారీ లాభాలతో పాటు లగ్జరీకార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్ లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని అన్నారు.అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం - అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్



**ఘట్కేసర్ జనవరి 23 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ లలో భాగంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకై కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ అన్నారు. తాను మాట్లాడుతూ పది ఏళ్లలో ఒక కొత్త రేషన్ కార్డు, ఇల్లు ఇవన్నీ ప్రభుత్వం ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏలెత్తి చూపడానికి ప్రయత్నిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తుందని, వచ్చిన సంవత్సరంలోపు కొత్త రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఇతర పార్టీలో వాళ్లు చెప్పే మాటలకు మోసపోకండి, లబ్ధిదారులు అందరికీ న్యాయం చేసే విధంగా చూస్తామని అని అన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

## తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 23:**

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. గురువారం మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు అటువంటి వాటికి అర్హులను గుర్తించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ నాలుగు పథకాలలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని ప్రతి పేదవారికి చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వహీద్, ఎంపీ ఓ ఇబ్రహీం, ఏ ఈ అఖిల్, ఏపీవో వెంకన్న, ఏఈఓ అయేషా, కార్యదర్శి బద్దం ఉమా, రాజేష్, మార్కెట్ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మామిడి వెంకన్న, కొమ్ము అంజయ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..